తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

సోమవారం 06 జూలై 2026

పేజీలు : 8

## నూతన మున్సిపాలిటీని అభివృద్ధి చేసే

# బాధ్యత నాదే



- ○కల్లూరు మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- ○ కల్లూరు మున్సిపాలిటీలో15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ○ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కల్లూరు జూలై 5 (జనంసాక్షి)**

కల్లూరు మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కలెక్టర్ దివాకర్ లతో కలిసి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కల్లూరు మండల మండల పరిధిలోని చిన్న కోరు కొండి గ్రామంలో 3.5 కిలోమీటర్ల బిటి రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామ సమీపాన వాగుపై నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లతో కలిసి ప్రారంభించారు.

కల్లూరు మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఎన్ఎస్పి లో జాతీయ రహదారిపై రింగ్ సెంటర్ జంక్షన్ నిర్మాణం. తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని అభివృద్ధి పనులు ఆగే ప్రసక్తే లేదని ప్రజల విశ్వాసమే మా ప్రయత్నానికి బలం చేకూరుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ సమాచార శాఖల మంత్రి పొంగుతేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్లూరు మున్సిపాలిటీని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో

ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రస్తుతం మంజూరైన15 కోట్ల రూపాయలకు మరో 25 కోట్లతో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని వాటికి కూడా నిధులు విడుదల చేస్తామని అన్నారు. నేను పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేని అయినప్పటికీ కల్లూరు నా సొంత ప్రాంతమని దీన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నా మీదే ఉందని అది ఎప్పటికీ గుర్తుంచుకుంటానని అన్నారు. పేదల కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు మీ అందరికీ తెలుసు అని అదే విశ్వాసంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను మంత్రి దృష్టి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి సుందర యాదవ్, మున్సిపాలిటీ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి , చిన్న కోరు కొండి సర్పంచ్ బూదాటి గీతారెడ్డి, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప,డివిజన్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరుమండల కమిటీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, గంగాదేవి పాడు సర్పంచ్ మాలోత్ రాధాకృష్ణ, సీనియర్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, బుక్కా కృష్ణవేణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బూదాటి నారపరెడ్డి. గుగులోత్ ప్రసాద్, ఆళ్లకుంట నరసింహారావు, బోల్లంశంకర్ గౌడ్ , ధరావత్ రవికుమార్, జిల్లెల్ల కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, లక్కినేని కృష్ణ, బొల్లంరామారావు,మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, దాసరి సుధారాణి, భూక్యరాంబాయి, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, ఉబ్బన రాంబాబు గుండ్ల పుల్లారావు,, కిష్టంశెట్టి లక్ష్మి కొండలరావు, మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశ అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ నరసింహ

○కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో ఎస్పీ ఆదేశాలు.

○గంజాయి, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా.. ○రౌడీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ..

**కోదాడ,(జనంసాక్షి):**

ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పారదర్శకతతో, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఆదివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ లో భాగంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేరస్తుల కదలికపై నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి క్రయవిక్రయాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. కోదాడ పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయిస్తున్న నేరస్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు పాత నేరస్తుల కు నెలవారీ కౌన్సెలింగ్ కూడా చేపట్టాలన్నారు. యువత, విద్యార్థులు గంజాయి తదితర మాదకద్రవ్యాల బారిన పడకుండా కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు పగడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ను ఆయనగుర్తు చేశారు.. రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను సజావుగా కొనసాగించాలన్నారు.. మారుతున్న సాంకేతిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు పెరగకుండా పరిశు భ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న పోలీస్ క్వార్టర్లను డిస్మెంటల్ చేసేందుకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట డిఎస్పి శ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్ నాయక్, ఎస్సైలు ఉన్నారు.



## చెట్లు నరికివేతల వెనుక బీట్ ఆఫీసర్ హస్తం?

○అడవి సంపదను కాపాడాల్సిన వారే చెట్లను నరికి వేస్తున్నారు

○అడవికి కాపులదారులే చెట్లకు శత్రువులా? ○అడవికి కాపలదారులే చెట్ల గొడ్డలి!

**చందంపేట జూలై 5 (జనం సాక్షి)**



చందంపేట మండలంలో చిత్రాల గ్రామ సమీపంలోని పాలపాడు ప్రాంతంలో ఫారెస్ట్ శాఖలో వాచర్లుగా పనిచేస్తున్న నలుగురు వ్యక్తులు చెట్లను నరికి బైకులపై తరలిస్తున్నా దృశ్యాన్ని జనం సాక్షి చిత్రాన్ని బంధించి. చెట్లను నరికి వేతలో పాల్గొన్న నలుగురు వాళ్లను అడగగా మేము బీట్ ఆఫీసర్లకు చెప్పే చెట్లను నరికి తీసుకెళు న్నామని వారన్నారు. అడవి సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత తో ఉన్న బీట్ ఆఫీసర్ మరియు వాచర్లుగా పనిచేస్తున్న వ్యక్తులు చెట్ల నరికివేతల్లో పాల్గొనడం తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి అడవులను కాపాడాల్సిన వారే వాటి విధ్వాసానికి కారణమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. విలువైన చెట్లను నరికివేత వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని వన్యప్రాణుల నివాసాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికివేతలు పాల్గొన్న వాచర్లపై మరియు బీట్ ఆఫీసర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇక్కడ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






# అధికారుల ఏకపక్ష నిర్ణయాలకు హైకోర్టు బ్రేక్

○సహజ న్యాయ సూత్రాలే పరిపాలనకు పునాది.. వాటిని విస్మరిస్తే ఉత్తర్వులు నిలవవు

○శోకాజ్ నోటీసు లేకుండా చర్యలు చెల్లవు ? న్యాయస్థానం స్పష్టమైన సందేశం

○అధికార దుర్వినియోగానికి చెక్.. ప్రజాస్వామ్య విలువలకు హైకోర్టు పెద్దపీట




మర్రిగూడ, జూలై 5 (జనం సాక్షి )
ప్రభుత్వ పరిపాలనలో అధికారులకు చట్టం కల్పించిన అధికారాలు అపరిమితమైనవి కావు. అవి రాజ్యాంగం, చట్టం, సహజ న్యాయ సూత్రాల పరిధిలోనే వినియోగించాల్సి ఉంటుంది. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇదే విషయాన్ని మరోసారి స్పష్టంగా గుర్తు చేసింది. సంబంధిత ఉద్యోగికి ఎలాంటి శోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా, వినిపించే అవకాశం కల్పించకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార వ్యవస్థకు ఒక బలమైన హెచ్చరికగా మారింది.
ఈ తీర్పు కేవలం ఒక ఉద్యోగికి న్యాయం చేయడమే కాదు.. ప్రభుత్వ శాఖల్లో పెరుగుతున్న ఏకపక్ష నిర్ణయాలు, అధికార దుర్వినియోగం, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తీసుకునే పరిపాలనా చర్యలపై కూడా స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

**సహజ న్యాయ సూత్రాలు అంటే ఏమిటి?**
సహజ న్యాయ సూత్రాల్లో ప్రధానమైన అంశం "వినిపించే అవకాశం కల్పించాలి" (ఆడియో ఆల్టరమ్ పార్టమ్). అంటే ఏ వ్యక్తిపై ప్రతికూల నిర్ణయం తీసుకునే ముందు అతని వివరణ తప్పనిసరిగా వినాలి. మరో ముఖ్యమైన సూత్రం నిష్పాక్షికత. నిర్ణయం తీసుకునే అధికారి ఎలాంటి వ్యక్తిగత, రాజకీయ లేదా ఇతర ప్రభావాలకు లోనుకాకుండా వ్యవహరించాలి.
ఈ రెండు సూత్రాలను విస్మరించిన పరిపాలనా నిర్ణయాలు చట్టపరంగా నిలబడే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని న్యాయస్థానాలు పదేపదే స్పష్టం చేస్తున్నాయి.

**అధికారులకు గుణపాఠం**
కొన్ని సందర్భాల్లో కింది స్థాయి సిబ్బందిపై ఎలాంటి కారణాలు నమోదు చేయకుండా, శోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా బదిలీలు, బాధ్యతల తొలగింపులు లేదా ఇతర పరిపాలనా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అలాంటి చర్యలు అధికార దుర్వినియోగానికి నిదర్శనంగా మారే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.
హైకోర్టు తాజా తీర్పు ప్రకారం, చట్టబద్ధమైన విధానాన్ని పాటించకుండా తీసుకున్న ఉత్తర్వులు న్యాయస్థానం ముందు నిలబడవని స్పష్టమైంది.

**మానవ హక్కుల కోణం కూడా ఉంది**
ఒక ఉద్యోగి గౌరవం, ఉపాధి, పరిపాలనా హక్కులను ప్రభావితం చేసే నిర్ణయం తీసుకునే ముందు అతని వివరణ తీసుకోకపోవడం సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘనే కాకుండా, కొన్ని సందర్భాల్లో మానవ హక్కుల ఉల్లంఘనగా కూడా పరిగణించబడే అవకాశం ఉందని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**న్యాయస్థాన తీర్పులకు గౌరవం అవసరం**
ప్రభుత్వ అధికారులు తమ అధికారాలను చట్టబద్ధంగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా వినియోగించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. న్యాయస్థానాలు నిర్దేశించిన మార్గదర్శకాలు, సహజ న్యాయ సూత్రాలు, రాజ్యాంగ విలువలను పాటించడం వల్లే ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పెరుగుతుంది. లేకపోతే ప్రభుత్వ నిర్ణయాలు కోర్టుల్లో నిలవకపోవడమే కాకుండా, శాఖల ప్రతిష్ఠ కూడా దెబ్బతింటుంది.



# మద్యం అమ్మకాలు జరిపితే తాట తీస్తాం

**- భద్రాచలంలో మూతపడుతున్న బెల్టు దుకాణాలు**

**- ఫలిస్తున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం కృషి**

**- కాపుల గోపి**

భద్రాచలం జూలై 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో బెల్టు దుకాణాలను పలు చోట్ల మూసివేస్తున్న క్రమంలో సుభాష్ నగర్ కాలనీలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు జరిపితే తాట తీస్తామని వార్డు సభ్యులు కాపుల గోపి అన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ పాలకవర్గం భద్రాచలంలో బెల్టు దుకాణాలను పూర్తిగా తొలగించాలని తీర్మానం చేయడంతో అందుకు తగిన విధంగా అధికారులతో పాటు పాలకవర్గ సభ్యులు తమ కాలనీల్లో బెల్టు దుకాణాలను మూసివేయిస్తున్నారు. పట్టణంలో ఇప్పటికే 60 శాతం వరకు బెల్టు దుకాణాలను మూసివేయగా మరికొన్ని చోట్ల చాటుగా సాగుతున్న మద్యం విక్రయాలను సైతం మూసివేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ తెలిపారు. కాగా తాతగుడి సెంటర్, రామాలయం సమీపంలో, శుభం ఫంక్షన్‌హాల్ ప్రాంతాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతుండటంపై ప్రజలు ఫిర్యాదు చేయడంతో వాటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**- కాలనీలో మద్యం అమ్మకాలు జరిపితే తాట తీస్తాం**
పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో బెల్ట్ షాప్స్ పెట్టి మద్యం అమ్మకాలు జరిపితే తాట తీస్తామని కాలనీలో బీఆర్ఎస్ వార్డు సభ్యులు కాపూరి గోపి, కాలనీ మహిళలు, యువకులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం బెల్ట్ షాప్స్ కు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. పట్టణంలోని అన్ని కాలనీలలో మహిళలు బెల్ట్ షాప్స్ కు వ్యతిరేకంగా ఉద్యమానికి నడుం బిగిస్తున్నారు. కాలనీలో ఎవరు మద్యం విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది

**- ఓట్ల పరిశీలనలో అందరూ భాగస్వామ్యం కావాలి**

**- మానె రామకృష్ణ**




భద్రాచలం జూలై 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పార్టీ కార్యకర్తలందరూ చురుగ్గా పాల్గొని ఓటర్లకు సహకరించాలని బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్ రావు, ఉడతా రమేష్, ఇమ్మండి నాగేశ్వరరావు, ప్రగళ్ల సతీష్, కాపూరి సీతామహాలక్ష్మి, రవికిరణ్, దానియేలు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంకు జీర్ణోద్ధరణ, కళావాహన

**ఆలయ వైభవం మరింత పెరగాలి - ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**

భద్రాచలం జూలై 05 (జనంసాక్షి)
భద్రాచలంలోని శిల్పినగర్‌లో ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో ఆదివారం జీర్ణోద్ధరణ, కళావాహన కార్యక్రమాలు, యాగం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయాన్ని దాతల సహకారంతో తిరిగి పునర్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భద్రాచలం ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మోత్కులగూడెం ప్రకృతి వనం దగ్గర వంగిన విద్యుత్ స్తంభాన్ని సరిచేసిన కరెంటు సిబ్బంది



జమ్మికుంట, జూలై 05 (జనం సాక్షి):
జమ్మికుంట మండలంలోని మోత్కుల గూడెం, మాచనపల్లి గ్రామాల మధ్య రోడ్డాం ప్రక్కన గల ప్రకృతి వనం వద్ద నాయిని చెరువు చెరువు శిఖం భూమిలో ఉన్నటువంటి 11 కె.వి లైన్ విద్యుత్ స్తంభం గత వర్షాకాలంలో వర్షపు నీటికి స్తంభం చుట్టూ ఉన్న మట్టినాని కొన్ని రోజుల క్రితం వంగి వైర్లు వేలాడుతుండడంతో గత వారం రోజుల క్రితం మాచనపల్లి గ్రామ ప్రజలు జనం సాక్షి జమ్మికుంట మండల విలేకరిని సంప్రదించి విద్యుత్తు స్తంభం వంగి వైర్లు వేలాడుతున్న విషయం తెలుపగా ఆట్టి విషయంపై స్పందించి వంగిన విద్యుత్ స్తంభం వద్దకు వెళ్లి ఫోటోలు తీసి జమ్మికుంట పట్టణ ఏ ఈ కి పంపించి సమస్య గురించి తెలిపి మాట్లాడడం జరిగింది.దీనిపై పట్టణ ఏ ఈ వెంటనే స్పందించి లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవీందర్ కు విషయం తెలుపగా ఆయన కాంట్రాక్టర్ ను రప్పించి తన సిబ్బందితో వెళ్లి వంగిన విద్యుత్ స్తంభాన్ని జెసిబి సహాయంతో శనివారం రోజున సరిచేయించడం జరిగింది.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే.. పొలంలో రైతే..



## మట్టి వాసనను మరిచిపోని మందుల సామేలు



ఒకవైపు ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉంటూనే, మరోవైపు రైతుగా పొలంలో కూలీలతో కలిసి చెమటోడ్చే నాయకుడు ఆయన. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అక్కడే ప్రత్యక్షమై అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపడం ఆయన నైజం. పేద దళిత రైతు కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ తన మూలాలను ఏమాత్రం మరిచిపోకుండా వ్యవసాయాన్నే జీవన విధానంగా కొనసాగిస్తున్నారు. పదవి గొప్పదైనా, రైతు అనే గుర్తింపే తనకు గర్వకారణమని చేతల్లో చూపిస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు.

తుంగతుర్తి, జూలై 5 (జనంసాక్షి):

MLA

### కూలీలతో కలసి పొలంలో చెమటోడ్చే తుంగతుర్తి ఎమ్మెల్యే

- దళిత రైతు కుటుంబం నుంచి అసెంబ్లీ వరకు స్ఫూర్తిదాయక ప్రయాణం
- తెలంగాణ ఉద్యమంలో 11 ఏళ్ల పోరాటం.. టికెట్ కోసం దీర్ఘ నిరీక్షణ
- అనేక రాజకీయ మలుపులు.. భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం

**వ్యవసాయాన్ని వదలని ప్రజాప్రతినిధి**


తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన మందుల సామేలు ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. నియోజకవర్గ ప్రజల హృదయాల్లో "తలలో నాలుకలా" ఉంటారని స్థానికులు చెబుతున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామేలు చిన్నప్పటి నుంచే వ్యవసాయంపై అపారమైన మక్కువ పెంచుకున్నారు. తమకున్న కొద్దిపాటి భూమితో పాటు ఇతరుల భూములను కూడా కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కూడా వ్యవసాయాన్ని వదలకుండా ప్రతి సీజన్‌లో స్వయంగా పొలంలోకి దిగుతారు. ట్రాక్టర్‌తో భూమిని దున్నడం, పారపట్టడం, యూరియా చల్లడం, మహిళా కూలీలకు నారు అందించడం, వరి నాట్లలో పాల్గొనడం వంటి పనులు స్వయంగా చేస్తుంటారు. పదవి, వయసు అన్న తేడా లేకుండా మహిళా కూలీలతో కలిసి పొలంలో పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఎమ్మెల్యే తమతో కలిసి పని చేయడం చూసిన కూలీలు ఆయన నిరాడంబరతను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**టికెట్ కోసం రెండు దశాబ్దాల నిరీక్షణ**

2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచే పార్టీలో చేరిన మందుల సామేలు తెలంగాణ ఉద్యమాన్ని గ్రామాల స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. 2001 నుంచి 2015 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2008లో తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ కావడంతో పార్టీ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. 2009లో ఎమ్మెల్యే టికెట్ ఖాయమని భావించిన సమయంలో టీఆర్ఎస్–టీడీపీ పొత్తు కారణంగా ఆ సీటు టీడీపీకి వెళ్లడంతో అవకాశం చేజారింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2014లో మళ్లీ టికెట్ ఆశించినా గాదరి కిషోర్ కుమార్‌కు అవకాశం లభించింది. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇవ్వడంతో గాదరి కిషోర్ విజయానికి కృషి చేశారు. అనంతరం టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి, 2016 అక్టోబర్ నుంచి 2021 వరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2018 ఎన్నికల్లో మరోసారి టికెట్ ఆశించినా సిట్టింగ్ ఎమ్మెల్యేకే అవకాశం దక్కడంతో మరోసారి నిరాశే ఎదురైంది.





**భారీ మెజార్టీతో అసెంబ్లీలోకి అడుగు**

2023 జూన్ 29న తిరుమలగిరిలో జరిగిన నియోజకవర్గ ప్రగతి నివేదన సభలో మరోసారి గాదరి కిషోర్ కుమార్‌కే టికెట్ ఇస్తామని కేటీఆర్ ప్రకటించడంతో మందుల సామేలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జూన్ 30న టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తదనంతరం సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో అప్పటి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి, బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌పై 51,094 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.

**కలిసొచ్చిన ఉద్యమ శ్రమ..**

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో దాదాపు 11 సంవత్సరాల పాటు ప్రతి మండలం, ప్రతి గ్రామం తిరుగుతూ ఉద్యమాన్ని బలోపేతం చేసిన నాయకుడిగా మందుల సామేలు ప్రత్యేక గుర్తింపు పొందారు. పదవులు లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. టీఆర్ఎస్‌లో ఎన్నో సంవత్సరాలు సేవలందించినప్పటికీ తన శ్రమకు తగిన గుర్తింపు దక్కలేదనే భావన ఆయనలో నెలకొంది. ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తే కార్పొరేషన్ పదవితో సరిపెట్టారని, రాజకీయంగా ఎదిగే అవకాశాలు దూరమయ్యాయని ఆయన అనుచరులు భావించారు. మూడోసారి కూడా టికెట్ నిరాకరించడంతో పార్టీకి రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు అవకాశం కల్పించడంతో ఉద్యమంలో చేసిన శ్రమకు రాజకీయ గుర్తింపు లభించింది. రైతు కుటుంబం నుంచి వచ్చిన సాధారణ వ్యక్తి... ప్రజా ఉద్యమాల్లో కష్టపడి ఎదిగి... చివరకు ఎమ్మెల్యేగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా మందుల సామేలు ప్రస్థానం నేటి యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# హుజూర్‌నగర్‌లో భారీ కార్డెన్ సెర్చ్

- ❑ అంబేద్కర్ కాలనీలో ప్రతి ఇల్లు తనఖీ
- ❑ 51 వాహనాలు సీజ్
- ❑ నేరాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
- ❑ కోదాడ డీఎస్పీ : శ్రీనివాసరెడ్డి

**హుజూర్ నగర్, జులై 5 (జనంసాక్షి):** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా హుజూర్‌నగర్ పట్టణంలో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున భారీ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, ఎస్ఐ నరేష్ నేతృత్వంలో ఉదయం 4:00 గంటలకు హుజూర్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఈ తనిఖీలు ప్రారంభమయ్యాయి. సుమారు 100 మంది పోలీసు సిబ్బందితో కాలనీ ని చుట్టుముట్టి ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేని 51 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సీజ్ చేసిన వాహనాల వివరాలు

**మోటార్ సైకిళ్లు 42 , ఆటోలు 08,** టాటా ఏస్ 01, మొత్తం 51 వాహనాలు సీజ్ చేశారు. తనిఖీలో అనుమానితుల వివరాలను సేకరించి, రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు, నేరాలను అరికట్టేందుకు ఈ కార్డెన్ సెర్చ్ చేపట్టినట్లు వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి తర్వాత అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా







పెట్టామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు హెచ్చరించారు. ఉదయం 8 గంటల వరకు కొనసాగిన ఈ కార్డెన్ సెర్చ్‌తో అంబేద్కర్ కాలనీలో ఒక్కసారిగా కలకలం రేపింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమ వాహనాలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ పత్రాలను పోలీసులకు చూపిస్తే సీజ్ చేసిన వాహనాలను అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చలి కంటి నరేష్, శ్రీకాంత్ గౌడ్, నవీన్ కుమార్, పరమేష్, ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన

**ఓటును కాపాడుకోవడం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు**

**(హుజూర్ నగర్, జనంసాక్షి):** పట్టణంలోని ప్రజలకు ఎస్ ఐ ఆర్ పై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. బూత్ నెంబర్ 225లో ఎస్ ఐ ఆర్ పై టి.పి.సి.సి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా, బిఎల్ఓ అన్వర్ బేగంతో కలిసి పూర్తిస్థాయిలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు బిఎల్ఏలు, రిసోర్స్ పర్సన్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఓటర్లకు ఫామ్స్ అందజేస్తూ ఎస్ఐఆర్ పై ఉన్న సందేశాలను అడిగి తెలుసుకుని ఎస్ఐఆర్ ఫారములు నింపే విధానం అందరికీ అర్థమయ్యే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భిఎల్ఏ కొండ నాగేందర్, వనపర్తి ప్రశాంత్, చక్రాల స్వాతి, బెల్లంకొండ ప్రసాద్, కొమ్ము శీను, చక్రాల లక్ష్మయ్య, వినోద్, వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నరికిన చెట్ల కొమ్మలు

- ❑ కరెంట్ తీగలపై పడి పది రోజులైనా తొలగింపు లేదు
- ❑ అబ్బుగూడెంలో ప్రజల్లో భయం
- ❑ ప్రమాదం జరిగేలోపు స్పందించాలని విజ్ఞప్తి



**అన్నపురెడ్డిపల్లి, జూలై 5 (జనంసాక్షి)** మండలంలోని అబ్బుగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. కరెంట్ తీగలకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయనే కారణంతో విద్యుత్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ల ద్వారా కొమ్మలను నరికించినప్పటికీ, వాటిని తొలగించకుండా విద్యుత్ తీగలపైనే, రహదారి పక్కనే వదిలేయడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.

మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలపై భారీ చెట్ల కొమ్మలు పడి పది రోజులు గడిచినా వాటిని తొలగించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ఆ కొమ్మలు విరిగి రోడ్డుపై పడితే వాహనదారులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు తెగిపడే ప్రమాదం కూడా పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, చెట్ల కొమ్మలను శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా కత్తిరించడం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. నరికిన కొమ్మలను వెంటనే తొలగించాల్సిన బాధ్యతను కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు విస్మరించారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు నిత్యం భయాందోళనల మధ్య ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గ్రామంలో ఏ క్షణమైనా ప్రమాదం సంభవించే అవకాశమున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, భవిష్యత్తులో శాస్త్రీయ విధానంలో చెట్ల కత్తిరింపు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు చర్యలే ప్రజల ప్రాణాలను కాపాడగలవని వారు పేర్కొంటున్నారు.

# మండలంలో '2 పర్సంటేజ్' అధికారి..?

- ❑ లేకుంటే 'టైడ్?అన్‌టైడ్' నిబంధన వర్తిస్తుందా..?
- ❑ సార్‌ది సెపరేట్ రూటు... వారానికి మూడు రోజులే డ్యూటీ.. మిగతా రోజులు టూర్లేనా..?
- ❑ డ్యూటీకి రాని ఉద్యోగులకే అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు?
- ❑ ఫిర్యాదులు వచ్చినా "అంతా సక్రమమే" అంటూ జిల్లా అధికారులకు తప్పుడు నివేదికలేనా..?
- ❑ 15వ ఆర్థిక సంఘం బిల్లుల కోసం 2 శాతం డిమాండ్ చేస్తున్నారనే ప్రచారం?
- ❑ మర్రిగూడ మండల అధికారిపై తీవ్ర చర్చ?

**మర్రిగూడ, జూలై5 (జనం సాక్షి)** మర్రిగూడ మండల అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి వ్యవహారశైలి ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కార్యాలయానికి వారానికి రెండు లేదా మూడు రోజులే హాజరవుతూ, మిగతా రోజులు టూర్ల పేరుతో గడుపుతున్నారని ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో కార్యాలయ పనులు ఆలస్యమవుతున్నాయని, పరిపాలనపై ప్రభావం పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


అదే సమయంలో డ్యూటీలకు సక్రమంగా హాజరుకాని కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదులు వచ్చినా, వాటిపై సమగ్ర విచారణ చేపట్టకుండా "అంతా సక్రమంగానే ఉంది" అనే విధంగా జిల్లా అధికారులకు నివేదికలు పంపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫిర్యాదు చేసిన వారిలో అసంతృప్తి నెలకొన్నట్లు సమాచారం.

గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల బిల్లుల విషయంలో కూడా ఈ అధికారి పేరు చర్చకు వస్తోంది. బిల్లులు మంజూరు కావాలంటే 2 శాతం ఇవ్వాల్సిందేనని, లేకుంటే టైడ్?అన్‌టైడ్ నిబంధనలను సాకుగా చూపిస్తూ బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారనే ఆరోపణలు సంబంధిత వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం కార్యదర్శుల మధ్య తీవ్ర చర్చకు దారితీసినట్లు తెలుస్తోంది.

కొంతమంది కార్యదర్శుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ప్రతీకార చర్యలకు గురవుతామనే భయంతో చాలామంది బహిరంగంగా మాట్లాడేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు అధికారిక ఆధారాలు వెలుగులోకి రాలేదు.

అధికారిపై గతంలోనూ పలు ఫిర్యాదులు వెళ్లినా వాటిపై లోతైన విచారణ జరగలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మండల అభివృద్ధి శాఖ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు మొత్తం వ్యవహారంపై స్వతంత్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవాస్తవమైతే అధికారిపై ఉన్న సందేహాలకు తెరదించాలని అభిప్రాయపడుతున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రికి రూ.10 లక్షల విలువైన

# వైద్య పరికరాలు అందజేత

### పసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు

**భద్రాచలం జూలై 05 (జనంసాక్షి)**

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.10 లక్షల విలువైన వివిధ వైద్య పరికరాలను వసుధ ఫౌండేషన్ అందజేసింది. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చాలని అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజను కోరారు. ఈ క్రమంలో వసుధ ఫౌండేషన్ అధ్యర్యంలో సుమారు రూ.10 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్‌కు అందజేశారు. వసుధ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ వేగేశన శ్రీనివాస రాజు ద్వారా ఈ వైద్య పరికరాల అందజేత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ కార్యక్రమంలో పాల్లోన్న ప్రమఖులు మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. భవిష్యత్తులోనూ వసుధ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్



**భూదాన్ పోచంపల్లి, జూలై 5 (జనంసాక్షి):**

మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన పున్న లావణ్య నరేష్ దంపతులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలాల్‌పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్ల మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు పాలకూర్ల ఆగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శాపాక భిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, వడ్డేపల్లి విష్ణు, శాపాక శంకర్, కేసారం నరేందర్ రెడ్డి, బైరు శివాజీ గౌడ్, శాపాక శ్యామ్, కేసారం శ్రీకాంత్ రెడ్డి, గుండ్ల శ్రీరాములు ముదిరాజ్, పాలకూర్ల ఉపేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్‌లో స్వర్ణ పతకం ప్రదానం

**ఎల్లారెడ్డి జనంసాక్షి జూలై 05:**



హైదరాబాద్: నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఔంంఖీఓ)లో ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండా గ్రామానికి చెందిన సబవత్ రమేష్ చిన్న కుమారుడు వసంత నాయక్ నిన్న విడుదలైన యూనివర్సిటీ ఫలితాలలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించి స్వర్ణ పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని తండావాసులు తెలిపారు. విద్యార్థి సాధించిన ప్రతిభను డైరెక్టర్ అభినందించారు. వ్యవసాయ పరిశోధన, నిర్వహణ రంగంలో విద్యార్థుల ప్రోత్సాహానికి ఇలాంటి గుర్తింపులు దోహదపడతాయని పేర్కొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

### - వరి విత్తనాలకు పూజలు చేసిన చెల్పూర్ భక్త బృందం

**భద్రాచలం జూలై 05 (జనంసాక్షి)**



భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి ఆదివారం ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

**- వరి విత్తనాలకు పూజలు చేసిన చిల్పూర్ భక్త బృందం**

11వ కోటి తలంబ్రాల మహా యజ్ఞంలో భాగంగా భూపాల్ పల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన శ్రీ భక్త రామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో వరి విత్తనాలకు పూజలు చేశారు. గత పది సంవత్సరాలుగా సీతారాముల కల్యాణానికి కోటిగోటి తలంబ్రాలు సమర్పిస్తుంటారు. ఈ క్రమంలో ఆదివారం పొలంలో నాటే వరి విత్తనాలకు పూజలు చేయించి తీసుకెళ్లారు. అనంతరం వాటిని చల్లి పంటను పండించి మహిళలు ఇచ్చే వడ్లను వలిపించి సీతారాముల కల్యాణానికి సమర్పించనున్నారు.

# అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

**కనగల్లు, జులై 5 (జనంసాక్షి)**



ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. ఆదివారం తెల్లవారుజామున అమ్మవారిని ఆలయ అర్చకులు వేద మంత్రోచనాలతో అలంకరించి భక్తులకు దివ్యదర్శనం గావించారు, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు మూడుసార్లు ఆలయ ప్రదక్షణ చేసి ఆలయ ప్రవేశం చేసిన భక్తులకు కుంకుమార్చన పూజలు, గోత్రనామార్చన చేసినానంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకొని పట్టు వస్త్రాలు, వడి బియ్యం, కానుకలు, సమర్పించి తమ మొక్కలను తీర్చుకున్నారు. కుటుంబ, ఆరోగ్య, వ్యాపార, అభివృద్ధిలో అమ్మవారి కృపాకటాక్షం కలిగి ఉండి కోరిన కోరికలు తీరినందున అమ్మవారికి బోనాలను, సమర్పించి ధూప దీప నైవేద్యాలను అందజేశారు. ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి ఈవో నాగిరెడ్డి సిబ్బంది నాగేశ్వరరావు,కె ఉపేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు నాగోజ్ మల్లాచారి, దామోదరచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, శ్రీనివాసాచార్యులు, పర్యవేక్షణ చేశారు.

# బైక్ ని డీకొట్టిన కంటైనర్..

## భార్య మృతి భర్తకు తీవ్ర గాయాలు

**జనంసాక్షి, మిర్యాలగూడ :**





బైక్ ను కంటైనర్ డీ కొట్టడం తో భార్య మృతి చెంది భర్తకు తీవ్ర గాయాలు అయిన సంఘటన మిర్యాలగూడ లో చోటుచేసు కున్నది. మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా కు చెందిన ధనవత్ కమ్లి (50)భర్త సక్రు తో కలిసి ఆదివారం ఉదయం ట్యాంక్ తండా నుండి మిర్యాలగూడ బస్టాండ్ కి బైక్ పై వెళ్తూ అద్దంకి నార్కెట్ పల్లి రోడ్ పై నందిపాడు చౌరస్తా వద్ద రోడ్ దాటుతుండగా చెన్నయ్ నుండి హైద్రాబాద్ వెళుతున్న కంటైనర్ వేగంగా డీ కొట్టింది.దీంతో కమ్లి అక్కడికక్కడే మృతిచెందగా ఆమె భర్త సక్రు కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను వెంటనే అతనికి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు.×బంధువుల ధర్నా× ప్రమాదం లో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆ గ్రామ ప్రజలు బందు మిత్రులు ప్రమాద స్థలానికి చేరుకొని చనిపోయిన వారి కుటుంబానికి తగిన న్యాయం చెయ్యాలని, ఇక్కడ తరుచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలని రోడ్డు పై బైటయించి రాస్తారోకో నిర్వహిచడం జరిగింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు రోడ్డు పై నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయ్యింది.×మృతురాలు కుటుంబాన్ని పరా మర్శించిన ఎమ్మెల్యే×ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కమిలి మృతదేహాన్ని సందర్శించి, గాయపడిన సక్రు చికిత్స పొందుతున్న హాస్పిటల్ వద్దకి వెళ్లి అతని ని పరామర్శించి, వారికీ సరైన వైద్యం అందించాలని వైద్యులని కోరారు.



## ఘనంగా కాంగ్రెస్ నేత చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**ఖమ్మం, జూలై 5, (జనంసాక్షి)** :రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి శ్రీచరణ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఖమ్మం నగరంలో ఘనంగా జరిగాయి. యూత్ కాంగ్రెస్ నాయకుడు సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ సంబరాలను వైభవంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి రామ్‌రెడ్డి శ్రీచరణ్‌రెడ్డి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పి. భాగ్యరాజు, సొంద్ మియా, సాగర్, అరవింద్, రాజేష్, శివ తదితరులు పాల్గొని సంబరాల్లో పాలుపంచుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు సుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# భయం వీడండి..ఫిర్యాదు చేయండి..

### - మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్..

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి** :ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలు,బాలికల భద్రతకు భరోసాగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖపై, షీ టీమ్స్‌పై విశ్వాసం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్‌లో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళలు, బాలికలు, చిన్నారులను ఎవరైనా వేధించినా వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు.

**షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700**
**పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386**
**మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385**

అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్–100కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ–సేఫ్ (టి–సేఫ్ ? ట్రావెల్ సేఫ్) యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

జూన్?2026 నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్‌కు మొత్తం 70 ఫిర్యాదులు అందాయి.షీ టీమ్స్ కార్యాలయాలకు నేరుగా అందిన ఫిర్యాదులు – 20,షీ టీమ్ వాట్సాప్ ద్వారా అందిన ఫిర్యాదులు – 07,రెడ్ హ్యాండెడ్ (ప్రత్యక్షంగా పట్టుబడిన) కేసులు – 43,మొత్తం 70 ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు.ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినవి – 06,పెట్టీ కేసులు నమోదు చేసినవి – 23,కౌన్సెలింగ్ నిర్వహించినవి – 28,హెచ్చరించి విడిచిపెట్టినవి – 12, ఉపసంహరించుకున్న ఫిర్యాదులు – 01, పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన షీ టీమ్స్ బహిరంగ ప్రదేశాలు,పార్కులు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 43 మంది వేధింపుదారులను పట్టుకున్నాయి. వారిపై పెట్టీ కేసులు నమోదు చేయడంతో పాటు,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించారు.

**జూన్-2026లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు..**

పెద్దపల్లి జిల్లా – 32,మంచిర్యాల జిల్లా 30,మొత్తం – 62 అవగాహన కార్యక్రమాలు.జూన్–2026లో నిర్వహించిన హాట్‌స్పాట్ తనిఖీలు. పెద్దపల్లి జిల్లా – 122,మంచిర్యాల జిల్లా ? 170,మొత్తం – 292 హాట్‌స్పాట్ తనిఖీలు,మహిళలు,బాలికలపై వేధింపులు,అసభ్య ప్రవర్తన,ఈవ్‌టీజింగ్ వంటి సంఘటనలను ఏమాత్రం సహించబోమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. బాధితులు నిర్భయంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర

## డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 5 (జనంసాక్షి)** ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచి వేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు



ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు.దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు.మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యం లో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు.తప్ప జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడు కోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం, కామా ప్రభాకర్, అమ్మడాల ఉపేంద్ర కనికెళ్ల నానితదితరులు పాల్గొన్నారు.

# కోటపాటి రుక్మారావుకు “స్తంభాద్రి స్ఫూర్తి పురస్కారం



**ఖమ్మం, జూలై 5, (జనంసాక్షి) :** లలిత కళా సమాఖ్య, మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సామాజిక సేవ, విద్యాభివృద్ధి, ప్రభుత్వ సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, బాలుర హాస్టల్?బి, ఖమ్మం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (గ్రేడ్-ఎ) కోటపాటి రుక్మారావుకు ప్రతిష్ఠాత్మకమైన ”స్తంభాద్రి స్ఫూర్తి పురస్కారం?2026” ను ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో కోటపాటి రుక్మారావు అందిస్తున్ననికి ఆదర్శప్రాయమని కొనియాడారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డు స్వీకరించిన అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు లభించిన గొప్ప గుర్తింపని, అదే సమయంలో సమాజం పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసిన లలిత కళా సమాఖ్య మరియు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత నిబద్ధతతో సేవలందిస్తానని పేర్కొన్నారు. అనంతరం అవార్డు వచ్చిన సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

**రేషనలైజేషన్ జీవో 25 ను సవరించాలి**

**పిఆర్సి వెంటనే అమలు చేయాలి**

**టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**

**ఆళ్ల పల్లి జూలై 5:( జనంసాక్షి);** తెలంగాణ రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేత పై ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలి. ఈకార్యక్రమంలోటిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ వారికి అనుకూలమైన విద్యారంగాన్ని ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు విద్యకు పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యకు దూరం చేయడమే అని అన్నారు ప్రజలు చైతన్యవంతులై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాలని లేనిచో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడతాయని గాటుగా విమర్శించారు మూడు సంవత్సరాల పిఆర్సి పెండింగ్లో ఉండడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండడం ఉద్యోగ ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు ప్రతి ఉపాధ్యా యులలో చైతన్యం రావాలని నాయకత్వాలు ఇచ్చే పిలుపుకు ప్రతి ఉపాధ్యాయులు స్పందించడం అవసరమని తెలిపారు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు టీపిటిఎఫ్ కట్టుబడి ఉందని తెలిపారు కేజీబీవీ సిబ్బంది సర్వీసులను రెగ్యులరైజేషన్ చేసి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్, టీపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి జోగా రాంబాబు జిల్లా కౌన్సిలర్ చేనేశ్వరరావు, ఉపాధ్యాయ దర్శిని పత్రిక ప్రధాన సంపాదకులు ఏ నాగిరెడ్డి,కృష్ణయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలి
- 23 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి




**టేకులపల్లి, జులై 5(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడడానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేయకపో వడం, తగిన బడ్జెట్ కేటాయించకపోవడం ప్రధాన కారణమని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి అన్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన ఏహెచ్ఎస్ పాల్వంచలో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యా రంగంలో కార్పొరేట్ శక్తులను చొప్పిస్తూ వారికి అనుకూలమైన విద్యారంగాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని,దీనిని వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో 23 వేల పాఠశాలల ను మూసివేస్తామని చెప్పడమంటే పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేయడ మేనన్నారు.ప్రజలు చైతన్యవంతులై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాలని,లేనిచో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యవస్థీకృతమైన సమస్యలు పరిష్కరించబడకపోగా పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో టీజీఈజేఏసి నాయకత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పక్షాన బలంగా నిలబడాల్సి న అవసరం ఉందన్నారు.మూడు సంవత్సరాలుగా పిఆర్సి పెండింగ్లో ఉండడం,ఆరు డిఏలు పెండింగ్లో ఉండడం ఉద్యోగ,ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.సమస్యలు పరిష్కరించబడాలంటే ప్రతి ఉపాధ్యాయులలో చైతన్యం రావాలన్నారు.నాయకత్వాలు ఇచ్చే పిలుపుకు ప్రతి ఉపాధ్యాయులు స్పందించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు టిపిటిఎఫ్ కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు జరుగుతున్న నష్టాన్ని, ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నించాల న్నారు.ముఖ్యమంత్రి మాటలు చెబుతున్నారు గాని వారి హామీలు అమలు కావడం లేదన్నారు.ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని,2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే క్లియర్ చేయాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టాలని,గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు పదోన్నతులు చేపట్టాలని,సిఆర్టిల సర్వీసును రెగ్యులరై చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు జీవో 190 ప్రకారం డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాలని,జీవో 317 స్పౌజ్ బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సిపిఎస్ ఉపాధ్యాయుల పెండింగ్ డిఏ ఏరియర్స్ చెల్లించాలని,హెల్త్ కార్డులకు సంబంధించి వెంటనే చర్చలు జరిపి అమలు చేయాలని,కేజీబీవీ సిబ్బంది సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని,ప్రభుత్వ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని పత్రిక ప్రధాన సంపాదకులు ఏ.నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాంబాబు,రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, సరియా,కృష్ణయ్య,జిల్లా కార్యదర్శి భాగ్యరావ్, రమేష్,కృష్ణయ్య, కృష్ణబాబు, కిషన్, హనుమంత, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకట్రాం, సర్వేశ్వరరావు ,కె.వెంకటేశ్వర్లు, రాంజీ,సమ్మయ్య, కన్నమ్మ,జిల్లా కౌన్సిలర్స్ చెన్నారావు, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.